# TAM పత్రిక

OCT 2018 VOL 4 ISSUE 4

మేరీలాండ్ తెలుగు సంఘం
TAM
TELUGU ASSOCIATION OF MARYLAND

11 ఘూటు

15 ఈ నగరానికి ఏమైంది ?

మరెన్నో విశేషాలు ..



www.tamaryland.org

## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

ఎల్లప్పుడూ విలువైన సలహాలు ఇస్తూ, అన్ని రకాలుగా సహాయం అందించే మా సలహా మండలి సభ్యులు శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, శ్రీమతి రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్ల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# FOUNDERS


Srinivas Kukatla
**Founder**



Srini Samineni
**Co-Founder**


Venkat Yarram
**Co-Founder**


Suresh Geda
**Co-Founder**

శ్రీనివాస్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, వెంకట్ యర్రం, సురేష్ గెడ...ఈ నలుగురు TAM కు నాలుగు స్థంబాలై మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఒక్క తాటి పైకి తెచ్చే కార్య సాధనలో విజయవంతమయ్యారు. వీరి కృషికి ఫలితంగా ఆగస్టు 15, 2015 న TAM ఆవిర్భవించింది. మేరీలాండ్ లోని తెలుగు వారందరికీ సుపరిచితులైన వీరి స్నేహభావమే ఎన్నో కుటుంబాలను TAM సభ్యులుగా చేసింది. పదవులతో సంబంధం లేకుండా మేరీలాండ్ లోని తెలుగు వారి మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా వీరు ఎల్లప్పుడూ పాటు పడతారు.

# BOARD OF DIRECTORS


Raj Yaramala - Chairman


Kalyani - Secretary


Suma Donga


Jagadish Ganapathinedi


Anuradha Oruganti


Venkat Naraharisetty


Rakesh Madhav


Srini Samineni

# EXECUTIVE COMMITTEE


Suresh Geda
President


Subbu Sista -
Previous President


Naga Prasad Ganapaneni
Vice President


Venkat Kukatla
Jt. Secretary


Nagaraju Krishna
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 5 |
| సంపాదకీయం | 6 |
| TAM రక్త దాన శిబిరం | 7 |
| ఘాటు (కథ) | 11 |
| TAM ఆపన్న హస్తం | 14 |
| ఈ నగరానికి ఏమైంది (కథ) | 15 |
| TAM టేబుల్ టెన్నిస్ పోటీలు | 22 |
| జై హనుమ | 24 |
| కేరళ వరద సాయం | 26 |
| నా ఉబర్ అనుభవాలు | 27 |
| TAM బాడ్మింటన్ పోటీలు | 29 |
| లోకనాయకా ! వినాయకా ! | 33 |
| తైల వర్ణ చిత్రాలు | 39 |
| TAM వార్షిక వినోదావళి | 44 |
| Crossword | 50 |





అక్టోబరు 2018



ప్రధాన సంపాదకులు
Editor in Chief
**రాజశేఖర్ చెరుకూరి**

నిర్వాహక సంపాదకులు
**శ్రీనివాసరావు దామా**

ఫోటోలు
**వంశి గంధం**



The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.



**TAM Patrika**
**Telugu Association of Maryland**
tampatrika@tamaryland.org
info@tamaryland.org

**Telugu Association of Maryland**
**మేరీలాండ్ తెలుగు సంఘం**



# అధ్యక్షుని సందేశం

పచ్చటి పొలాలు... దండిగా పండే వరి... చక్కటి తోటలు.. చేపల చెరువులు... అన్నింటికీ మించి ఆత్మీయుల అంతులేని అభిమానం... ఇదీ కళ్ళు మూసుకుంటే నాకు కనిపించే మా గోదావరి. మరి అలాంటి కోనసీమను, తెలుగింటిని వదిలి అమెరికా లాంటి దూరదేశానికి రావల్సి వస్తుందని పదమూడేళ్ళ క్రితం కల్లో కూడా అనుకోలేదు. కాల మహిమో కంప్యూటర్ చలవో సగటు తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లలా నేను కూడా అమెరికా వచ్చాను. డబ్బుకి ఈ దేశంలో కరువు లేకపోయినా...డబ్బుని మించినవెన్నో కోల్పోయిన భావన మొదట్లో కలిగేది. మనుషులందరూ మీటలు నొక్కే యంత్రాల్లా కనపడేవారు. దీని నుండి బయటపడే మార్గం ఏమిటా అని ఆలోచిస్తే చుట్టూ ఉన్న తోటి తెలుగు వారే సమాధానంగా కనపడ్డారు. తెలుగు నేలని వదిలానే కానీ...తెలుగుదనాన్ని కాదు కదా అని మనసుకి స్ఫురించింది. మందితో మమేకమైతే కోల్పోయినవన్ని తిరిగి వస్తాయి అనిపించింది. అనుకున్నదే తడవుగా స్నేహితులతో కలిసి చిన్న చిన్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం...తెలుగు సంస్థల్లో సభ్యుడిగా చేరి తెలుగు వారితో కలిసి నడవడం చాలా ఆనందాన్నిచ్చాయి.

తెలుగుదనంతో పాటు తెలుగు వారు ఎప్పుడూ కోరుకునేది తెలుగింటి కమ్మటి భోజనం. అమ్మ చేతి వంటను మరిపించలేక పోయినా సాధ్యమైనంత వరకు నేను పని చేసిన సంస్థల్లోని కార్యక్రమాల్లో తెలుగు వారి రుచులైన పూతరేకులు, ఉలవచారు నుండి రాగి సంకటి, కొత్త మామిడికాయ పచ్చడి వరకు అవసరమైతే భారత దేశం నుంచి ఎన్నో ప్రయాసలకోర్చి తెప్పించిన సందర్భాలు కోకొల్లలు. మంచి భోజనం ద్వారా వచ్చే ఆశీర్వాదం మరియు మంచి పనుల చేత కలిగే ఆశీస్సులకు మించిన అదృష్టం కంటే ఇంకేమీ గొప్పవి కావని నా ప్రగాఢ విశ్వాసం.

ఎన్ని సంస్థల్లో పని చేసినా మేరీలాండ్ తెలుగు సంఘం (TAM) లో పనిచేసే అవకాశం కలగడం ఒక మరిచిపోలేని అనుభూతి. దీని స్థాపనలో కూడా నేను భాగస్వామినవ్వడం నా అదృష్టం. కుల మతాలకు, ప్రాంతీయవాదాలకు అతీతంగా, సేవా భావం మెండుగా కలిగిన సభ్యులతో నిండిన TAM సంస్థలో ఎన్నో పదవుల్లో పని చేసి 2017-18 కి గాను అధ్యక్షుడిగా ఎన్నికవడం ఎంతో గర్వంగా ఉంది. అంతే కాదు..ఇది మరింత బాధ్యతను పెంచింది. గొప్ప స్నేహితులను, అభిమానాన్ని, ప్రేమను, గౌరవాన్ని ఇచ్చి, కన్న వారికి, ఊరికీ దూరంగా ఉన్నానన్న భావన తొలగిస్తూ స్వంత కుటుంబాన్ని మరపించే TAM అభివృద్ధికి సహాయపడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశేష కృషి చేస్తానని, తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు గౌరవాన్ని తీసుకొచ్చే పనులు చేస్తానని...ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. అలాగే తెలుగు సంఘాలంటే చిన్న చూపు చూసే కొందరి అభిప్రాయాలు మార్చే దిశగా సంస్థని ముందుకు తీసుకెళతానని వాగ్దానం చేస్తున్నాను.



ఇట్లు..మీ..

సురేష్ గెడా

# సంపాదకీయం



## కొంగొత్త రోగం " ఫేవాట్విన్స్‌మానియా "

మానవాళికి ముప్పు కలిగించే విధంగా చాప కింద నీరులా పాకుతూ మానసిక రుగ్మతలకు దారితీస్తున్న కొత్త కొత్త వ్యాధులు సంఘంలో ప్రబలిపోతున్నాయి.... ఏంటి ఇదేదో తెలుగులోకి డబ్ చేసిన ఇంగ్లీష్ సినిమా డైలాగ్ లా ఉందా? కొత్త రోగాలంటే ఏదో అంతుచిక్కని వ్యాధులో, సైంటిస్టులు మందులు కనిపెట్టటానికి అహోరాత్రులు కష్టపడుతున్న జబ్బులో కాదు సుమీ ! ఇవి ఎంచక్కా మానసిక నియంత్రణతో తగ్గించుకోదగ్గ జబ్బులు. హమ్మయ్య... అయితే భయం లేదనుకుంటున్నారా? అంత వీజీ కాదు..."ఫేవాట్విన్స్‌మానియా"నా మజాకా...

మీకు వాట్సాప్ లోని ఒక గ్రూపులో మెసేజీ ఇంకో గ్రూపులో ఫార్వార్డ్ చేసే దాకా మనసు ఊరుకోవడం లేదా?

మీ అభిమాన వ్యక్తి ట్విట్టర్లో ఎప్పుడు ఏమి పెడుతున్నాడో చూడటానికి తెగ ఉత్సాహపడుతున్నారా?

మీదో, మీ కుక్క పిల్లదో ఒక ఫోటో ఫేస్‌బుక్ లో పెట్టి ఎన్ని లైకులు, కామెంట్లు వస్తున్నాయో చూసుకుని అతిగా మురిసిపోతున్నారా?

మీకు ఎప్పుడూ లైకులు పెట్టే వ్యక్తులు హఠాత్తుగా లైకులు పెట్టడం మానేస్తే వారి మీద కోపం పెంచుకుంటున్నారా?

అడ్డమైన గ్రూపుల్లో మెంబర్లుగా చేరి అక్కడ పెట్టిన చౌకబారు మెసేజీలకు మనసు నొచ్చుకుని బారుగా కామెంట్లు పెడుతున్నారా?

ఇన్స్టాగ్రాం లో సెల్ఫీలు మారుస్తూ గంటలు గంటలు గడుపుతున్నారా?

ఈ మధ్య కాలంలో మెడ, వేళ్ళు నొప్పి పెడుతున్నాయా? మూతి వంకర్లు తిరిగిపోతుందా? లేక చూపు మందగిస్తుందా?

అయితే మీకు ఫేవాట్విన్స్‌మానియా ఉన్నట్టే. అదేనండీ ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం మానియా అన్నమాట. పైన చెప్పిన గుణాలు కనపడితే.. ఇంక మీకు ఆ వ్యాధి ఉన్నట్టే. మీరు సభ్య సమాజానికి తప్పుడు మెసేజి ఇస్తున్నట్టే. కాబట్టి మీరు ఎంత తొందరగా మేలుకుంటే అంత మంచిదని అర్థం. లేకపోతే క్రింది పరిణామాలు తప్పవు.

- మీ జీవిత కాలం అల్పమైన విషయాల్లో కాలిపోవడం
- అనవసరమైన అనుమానాలతో మానసికంగా కృంగిపోవడం
- శారీరక శ్రమ లేక ఊరికే అలసిపోవడం..
- ఈ చెడు అలవాట్లు మీ పిల్లలకు సైతం అబ్బటం..
- పిల్లలపై మీ శ్రద్ధ తగ్గి వారు క్రమశిక్షణ కోల్పోవడం...

"ఇవన్నీ మనకి అవసరమా.." అనుకుంటే తక్షణమే మీరు సోషల్ మీడియా పై పెడుతున్న సమయాన్ని తగ్గించుకుని ఈ ఫేవాట్విన్స్‌మానియా బారి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడమే కాక ముందు తరాల వారిని కూడా ఈ మహమ్మారి బారి నుండి కాపాడండి. ఎంతయినా మీరు తెలివైన వాళ్ళు కదూ... పద్ధతి మార్చుకుంటారు... నాకు తెలుసు...

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# TAM రక్తదాన శిబిరం

మనం చేసిన దానం ఊరికే పోదు అనేది రక్త దానం విషయంలో అక్షరాలా నిజం. రక్త దానం చేసిన రెండు నెలల్లో మళ్ళీ మన శరీరం తిరిగి దానిని పెంపొందించుకోగలగడం మన అదృష్టం. అదీకాక మన శరీరానికి అవసరం అయిన దాని కంటే చాలా ఎక్కువ రక్తం మన ఒంట్లో ఉంటుంది అనేది సత్యం. అయినా చాలా మంది వివిధ అపోహలతో రక్త దానం చేయడానికి సంకోచిస్తారు. సరిహద్దుల్లో దేశాలని కాపాడే సైనికులకు, ప్రకృతి విపత్తుల్లో గాయపడిన అభాగ్యులకు, ప్రమాదాల్లో చావుబ్రతుకుల్లో ఉన్న తోటి పౌరులకు మన రక్తం ప్రాణాలను నిలబెట్టగలదు అని తెలిసినప్పుడు సహాయపడలేక పోవడం శోచనీయం. అసలు మనిషి మరో మనిషికి నష్టం లేకుండా చేసుకోగలిగిన గొప్ప వరం రక్త దానం. సరయిన సమయంలో రక్తం దొరక్క ఎవరైనా ఇబ్బంది పడటం లేదా చనిపోవడం అనేది మానవాళికి నిస్సందేహంగా ఒక అవమానకరమైన విషయం.

రక్త దానం యొక్క ఆవశ్యకతని దృష్టిలో పెట్టుకుని ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్థలు ఈ మహత్కార్యానికి తమ వంతు సహాయం చేస్తున్నాయి. అటువంటి వాటిలో ముఖ్యమైన "రెడ్ క్రాస్" సంస్థ అనుబంధంతో పిలుపునివ్వడమే తడవుగా TAM సభ్యులు మరియు TAM స్నేహితులు ఎంతో చైతన్యంతో ముందుకు వచ్చారు. జులై 4, 2018 న కొలంబియా లోని గ్రేటర్ మాంటిస్సోరిలో జరిగిన రక్త దాన శిబిరంలో 25 మంది TAM సభ్యులు సంతోషంగా రక్త దానం చేశారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన సభ్యులందరికీ, భోజనం స్పాన్సర్ చేసిన మసాలా పాట్ (కాకిస్‌విల్లె) రెస్టారెంట్ వారికి, మరిన్ని ఆహార పదార్థాలు సమకూర్చిన ఇతర సభ్యులకు, స్నేహితులకు TAM అధ్యక్షుడు సురేష్ గెడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




American Red Cross
Greater Chesapeake and
Potomac Blood Services Region
ON THE ROAD
TO SAVE LIVES
1-800-GIVE-LIFE







# Our Proud Sponsors


*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com



## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# Our Proud Sponsors

- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com



SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

కథ

# ఘూటు



-- రవి కొప్పరపు

పదహారో శతాబ్దం... 1510-1520 కాలం. దుర్భేద్యమైన విజయనగర సామ్రాజ్య సరిహద్దు ప్రాంతం. వేగంగా వస్తున్న గుర్రం చప్పుడు. ముసుగు కప్పుకొని వున్న ఒకతను గుర్రం మీద ఒక సంచీ పెట్టుకొని వస్తున్నాడు.

సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న భటులు అప్రమత్తం అయ్యారు. గుర్రం నగర సరిహద్దు ప్రాంతం దగ్గరికి వచ్చింది.

"ఆగు" గర్జించాడు ఆ సైనిక నాయకుడు చెయ్యి పైకెత్తి.

గుర్రం ఆగింది. కాగడా వెలుగులో తళతళా మెరుస్తున్న ఆయుధాలతో సైనికులు మెల్లగా చుట్టు ముట్టారు. ముసుగు మనిషి నెమ్మదిగా కిందికి దిగి ఒరలో ఉన్న కత్తి మీద చెయ్యి పెట్టి నుంచున్నాడు.

నాయకుడు ముందుకు వచ్చి, "ఎవరు నువ్వు? ఏం పని ఇక్కడ?" అనడిగాడు.

వచ్చినతను సంచీలో చెయ్యి పెట్టబోయాడు.

నాయకుడు చర్రున కత్తిదీసాడు, సైనికులు ముందుకు ఉరకబోయారు.

ముసుగు మనిషి వాళ్ళ వైపు చూసి, ఒక్క క్షణం ఆగి, తన ముసుగు తీసాడు. సైనికులు మొహాలు చూసుకున్నారు. నాయకుడు తేరుకొని "పరదేశీయుడు..." అని, సంచీ వైపు చూపిస్తూ "ఏమిటది?" అన్నాడు.

అతను సంచిలో చెయ్యి పెట్టి ఒక లేఖ బయటకి తీసాడు...దాని మీద పోర్చుగీసు రాజ ముద్ర కనబడింది.

నాయకుడు మెల్లగా వంగి లేఖ తీసుకుని, "సంచీ ఇవ్వు" అని దాని వైపు చూపించాడు.

వచ్చినతను సంచీ గట్టిగా పట్టుకున్నాడు. చెయ్యెత్తి, రాజప్రసాదం వైపు చూపిస్తూ ఏదో చెప్పాడు.

"సంచిలో ఏమున్నదో చూపిస్తే కాని లోపలికి వెళ్ళడానికి అనుమతి లేదు"

లోపలినుంచి ఒక పెద్ద పట్టువస్త్రం చుట్టి వున్నదేదో తీసాడు. నాయకుడు అది తీసుకొని, తెరిచి చూసి, మళ్ళీ చుట్టి అతనికి ఇచ్చాడు.

సైనికుల వైపు చూసి "ద్వారం తెరవండి. సైన్యాధికారి పెమ్మసాని గారి దగ్గరికి తీసుకెళ్ళాలి" అని చెప్పాడు.

★★★★ ★★★★ ★★★★

మహామంత్రి తిమ్మరుసు, సైన్యాధిపతి పెమ్మసాని, రామలింగ నాయకుడు, విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు, తమ ముందు వున్న లేఖనీ, పట్టు సంచీని చూస్తున్నారు.

"సంధి కోసం పంపించారు ప్రభూ పోర్చుగీసు రాజు. ఇది కేవలం మొదలు అని వ్రాశారు లేఖలో" తిమ్మరుసు అన్నారు.

"దేనికి మొదలు? సంధికా? యుద్ధానికా? సంధి కోసమైతే ఇదా పంపించేది?" సంచి వైపు చూపిస్తూ "మన చక్రవర్తి గారంటే ఎంత గౌరవం లేకపోతే ఇలాంటివి పంపిస్తారు? అసలేమిటవి? యే చెట్టుకి కాసే పళ్ళు? విషపూరితమైనవేమో? సంధికి రత్నాలు, వజ్రాలు, అత్యంత అపురూపమైన వస్తువులు, వస్త్రాలు, పంపించాలి. అదీను విశ్వవిఖ్యాతమైన చక్రవర్తి గారంటే ఇంకా జాగ్రత్తగా వుండాలి. అలాంటిది, మన ప్రభువుల్ని పనిగట్టుకొని అవమానించాలని ఈ చిన్న సంచీలోని పళ్ళని పంపిస్తారా? అసలు సంధి చేసే ఆలోచనేనా ఇది?" కోపంగా అడిగారు పెమ్మసాని.

తిమ్మరుసు గారన్నారు "శాంతం రామలింగ ! మన బలగం ఏమిటో బహమనీ సుల్తానుల దగ్గర నుంచి, తూర్పునున్న గజపతుల వరకు అందరికీ తెలుసు. అందుకే అవిచ్ఛిన్న విజయనగర సామ్రాజ్యాన్ని ఎన్ని సార్లు ఆక్రమించుకోవాలని చూసినా వారి వల్ల కాలేదు. నీ లాంటి సమర్థుడైన సైన్యాధిపతి, వీరత్వం ధారపోసిన మన ప్రభువులు ముందుండి నడిపించే వరకు మన సామ్రాజ్యాన్ని జయించే అవకాశమే లేదు"

ఆ మాటలతో కొంచెం శాంతించారు పెమ్మసాని. "మరి ఈ పళ్ళని పంపి సంధి అంటారేమిటి? అది మన ప్రభువులని అవమానించడం కాదా?"

తిమ్మరుసు ముందుకు వంగి ఒక ఫలాన్ని తీసుకొని, పరీక్షగా చూసి "ఈ ఫలాన్ని ఎప్పుడూ చూడలేదు. దీన్ని పంపించారంటే ఎంతో అపురూపమైనది కాబోలు. విషపూరితం అయ్యి వుండదు. మన ప్రభువుల మీద విషప్రయోగం చెయ్యాలంటే, దూతని పంపరు. గూఢచారుల ద్వారా రహస్యంగా చేసేవాళ్ళు."

చక్రవర్తి ఇవి అన్నీ వింటూ అన్నారు "రాజ వంటకుడిని పిలిపించండి. అతనికి తెలుసేమో చూడండి."

అయిదు నిమిషాల్లో రాజవంటకుడు వాళ్ళ ముందున్నాడు.

చేతిలో ఆ చిన్న ఫలాన్ని పట్టుకొని "ఇంతకు మునుపెప్పుడూ నేను చూడలేదు ప్రభూ. కాని మా పెద నాన్న గారబ్బాయి పశ్చిమాన వున్న సింధు సాగరం రేవున వున్న గోపకపట్టణం లోని రాజప్రసాదంలో ఒక కొత్త ఫలాన్ని చూశాడంట. చాలా రుచికరంగా వుందని, కాని వంటలలో కలపాలని, పచ్చిగా తింటే ప్రమాదమని చెప్పాడు. పోర్చుగీసు ప్రభువులు అక్కడే పరిపాలిస్తున్నారు. కాబట్టి ఇది అదే అయ్యుంటుందని నా అనుమానం."

"సరే, మీరు ముందు ఒక వంటకము తయారు చేసి, రుచి చూసి, తరువాత ప్రభువులకి ఇవ్వండి. ఇది దేశ రక్షణకు సంభందించిన సమస్య. " అని తిమ్మరుసు గారు అజ్ఞాపించారు.

వంటకుడు అక్కడనుండి సరాసరి వంటగదికి వెళ్ళి తన కింద పని చేసే వాళ్ళందరినీ పిలిచి విషయం చెప్పాడు. "ప్రభువులు భోజన ప్రియులు. కాబట్టి ఈ కొత్త ఫలాన్ని ఉపయోగించి కొత్త వంటకం చెయ్యమని ఆజ్ఞ."

ఆ కొత్తగా వచ్చిన ఫలాలు కొన్ని తీసుకొని, కోసి పక్కన పెట్టారు. రక రకాల పథార్థాలు తయారయ్యాయి. ఆ వంట వాళ్ళలో దత్తుడు అనేవాడు రుచికి మిరియాలు వెయ్యబోయాడు.

రాజవంటకుడు ఆపి "దాని బదులు ఈ ఫలాన్ని వేసి, ఉడికించు. అలాగే నూనెలో వేరుగా ఇంకో ఫలాన్ని వేయించి, దాని మీద ఉప్పు చల్లి పక్కన పెట్టు."

దత్తుడు అలానే చేసాడు. వంట తయారయ్యింది. రుచి, ఉప్పు అన్నీ సరిపోయయేమో చూద్దామని గరిట తీసుకొని రుచి చూసాడు. దిమ్మ తిరిగింది. ఇలాంటి అద్భుతమైన పదార్థం తను చెయ్యగలని తనకే తెలియదు. అసలేంటిది ఇంత రుచిగా వుంది? మరుక్షణం మెదడులో ఒక మెరుపు. ఒక ఫలాన్ని ఇంటికి తీసుకెళితే? ప్రభువులు కావాలంటే ఇంకోటి తెచ్చుకోగలరు, తనబోటి వాడికి జన్మలో ఒకే ఒక్క అవకాశం వస్తుంది ఇలాంటి ఫలం తినడానికి.

ఆ రోజు తన పని అవ్వగానే, ఎవరికీ తెలియకుండా ఒక ఫలాన్ని తన దుస్తుల్లో పెట్టుకొని ఇంటికి తీసుకెళ్ళాడు దత్తుడు. తన భార్యకిచ్చి, జరిగిన విషయం చెప్పి, దానితో వంట చెయ్యమన్నాడు. ఆవిడ తెలివైనది. భర్త మరీ రాజుగారి భోజనశాలలో నుంచి దొంగతనంగా తెచ్చారంటే, ఏదో విశిష్టమైనదే అయ్యివుంటుంది. దాన్ని కోస్తే గింజలు కనిపించాయి. కొన్ని గింజలు పెరట్లో వున్న చెట్ల దగ్గర వేసి, మిగతా దాంతో వంట వండింది. ఆ రోజు వాళ్ళ కుటుంబం వాళ్ళ జీవితం లోనే అత్యంత రుచికరమైన భోజనం తిన్నారు. ఇంకా తినాలని వున్నా, ఆ పళ్ళు లేవు.

రెండు నెలలు గడిచాయి. దత్తుడి కూతురి పెళ్ళి. వాళ్ళ ఇంట్లో భోజనాలు. వియ్యంకులకి భోజనం విపరీతంగా నచ్చేసింది. దత్తుడి వియ్యంకురాలు, అతని భార్యని బ్రతిమాలి వంట ఎలా చేసారో చెప్పమంది. దత్తుడి భార్య పెరట్లో పెరుగుతున్న మొక్కని చూపించింది. వియ్యంకురాలు తనకి కూడా కొన్ని పళ్ళు ఇవ్వమంది. దత్తుడి భార్య సందేహించింది. ఇంతలో దత్తుడు, వియ్యంకుడు అక్కడికి వచ్చారు, విషయం తెలుసుకున్నారు. వియ్యంకుడు కూడా అదే మాటన్నాడు. దత్తుడు కుదరదన్నాడు. బయటకి తెలిస్తే తన తల లేచిపోతుందని భయం. కావాలంటే కట్నం సగానికి తగ్గించి ఇవ్వండి, ఈ ఫలంతో పాటు అన్నాడు వియ్యంకుడు. చాలా ప్రలోభమైన ప్రతిపాదన. దత్తుడికి ఇంకో కూతురు కూడా వుంది. ఆ అమ్మాయికీ పెళ్ళి చెయ్యాలి.

చివరికి సరేనన్నాడు.. కాని, ఇది వారి ఇంట్లో మాత్రమే వుండాలని ఎవ్వరికీ ఇవ్వకూడదని షరతు. సరే, పని పూర్తయ్యింది. ఇంకొన్ని నెలల తరువాత వియ్యంకుడి ఇంటికి ఎవరో పెద్ద మనిషి వస్తే ఆయన కూడా వారి భోజనం రుచి చూసి, అ పండు గురుంచి తెలుసుకొని కొన్ని పట్టుకెళ్ళాడు. అలా, ఒక సంవత్సరం తిరిగే సరికి తిమ్మరుసు గారికి బాగా పరిచయం వున్న ఒక వర్తుకుడి దగ్గరికి వెళ్ళింది. ఆయన దీనితో లాభపడచ్చని, దాన్ని అమ్ముకోవడానికి అనుమతి కోసం తిమ్మరుసు గారి దగ్గరికి తీసుకెళ్ళాడు.

అది చూసి తిమ్మరుసు గారు తెల్లబోయారు. ఇదేదో అపూర్వమైన ఫలమనుకుంటే, ఇంత సాధారణంగా దొరుకుతుందా? మరి రాజవంటకుడు అప్పుడలా చెప్పాడు? అంటే ఆ పోర్చుగీసు వాళ్ళు మన ప్రభువులని అవమానించారా? తక్షణం వంటవాడికి కబురెళ్ళింది. వాడు వచ్చి, మంత్రిగారి ముందున్న ఫలాన్ని చూసి అయోమయంలో పడ్డాడు. తిమ్మరుసు గారు విషయం చెబితే, వాడికి దత్తుడు గుర్తువచ్చి పిలిపించాడు.

దత్తుడు వచ్చి, ఆ ఫలాన్ని మంత్రి గారి ముందు చూసి భయంతో వణికిపోయాడు. తిమ్మరుసు గారు తీక్షణంగా చూసేసరికి బావురమని జరిగిందంతా చెప్పాడు. తనని క్షమించమని, ఇంకెప్పుడు ఇలా చెయ్యనని, కావాలంటే నగరం విడిచి కుటుంబంతో సహా వెళ్ళిపోతానని, పెళ్ళి కావాల్సిన కూతురు వుందని కాళ్ళు పట్టుకున్నాడు.

తిమ్మరుసు గారి యుక్తి చాలా లోతైనది. చాలా చురుకైన మెదడు. ఈ ఫలం ఇంతగా అందరికీ నచ్చిందంటే, దీన్ని కొనడానికి ఎవ్వరూ సందేహించరు. పైగా అన్ని చోట్లా సులువుగా మొలుస్తోంది. దీన్ని పెద్ద స్థాయిలో పండించి అమ్మితే, వర్తకం పెరుగుతుంది, కోశాగారానికి అదనపు రాబడి. దానితో అనేక రకాల ప్రజారంజక పనులు చేపట్టవచ్చు. సైనిక శక్తికి తోడ్పాటవుతుంది.

ఇలా అలోచించి ఆయనన్నారు "సరే క్షమిస్తాను. కాని నువ్వు ఈ రోజు నుంచి రకరకాల వంటలు ఈ ఫలంతో చేసే పద్ధతి ఆలోచించు. "

దత్తుడు వంగి, వంగి నమస్కారాలు పెట్టి వెళ్ళబోతోంటే, తిమ్మరుసు గారు అడిగారు.

"ఏమని పిలుస్తున్నారు మీరు ఈ ఫలాన్ని?"

దత్తుడన్నాడు "మిరియాల బదులు ఈ కాయ వేస్తున్నామండి. కాబట్టి మిరపకాయ అంటున్నాము"

# TAM ఆపన్న హస్తం

మూడు పూటలా ప్రశాంతంగా అన్నం తినడానికి మనలో చాలా మందికి సమయం ఉండదు. ఎన్నో పనులు, మరెన్నో కోర్కెలతో నిత్యం పరిగెడుతూనే ఉంటాం. చిన్నప్పుడు ఆడుకోవడంలో బిజీ.. లేదా చదువుకోవడంలో యమా బిజీ. కానీ మన అమ్మ నాన్న ఊరుకుంటారా? బ్రతిమాలో బామాలో ఏదో ఒకటి చేసి మనకి కడుపు నిండా తినిపించి తీరతారు. ఇక పెద్దయ్యాక మన ఇంట్లో పిల్లలకు కూడా మనం అలానే చేస్తాం. ఇది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఉండే తంతే అనుకుంటే పెద్ద పొరపాటే. మనకి తెలియని చాలా మందికి చాలా సమయం ఉంటుంది. కానీ మూడు పూటలా నోట్లోకి ముద్ద పోవడం గగనం అయ్యే వారు ఎందరో. వారికి కొసరి కొసరి వడ్డించేవారు ఉండరు. నా అనే వారు కనపడరు. అనాధాశ్రమాల్లో జీవిస్తూ ఉంటారు. అలాంటి వారికి మనకి తోచిన సహాయం చేయడం మనకి పెద్ద భారమేమీ కాదు. కానీ ఆ సాయం వారికి కొండంత అండగా ఉంటుంది. ఈ నేపథ్యంలో TAM వారు మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూ లైఫ్ చిల్డ్రన్ హోం అనే అనాధ శరణాలయం లోని 60 మంది పిల్లలకు ఒక నెలకు సరిపడా ఆహారపదార్థాలు పంపిణీ చేసి వారితో కొంత సమయం గడిపి వారి మోముల్లో చిరునవ్వు చూసే భాగ్యం పొందారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి తన ఇండియా ప్రయాణంలో భాగంగా TAM బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో ఒకరైన రాకేష్ చూసుకున్నారు. ఇదే విధంగా ప్రతి ఏడాది మరింత మంది పిల్లలకు సహాయం చేసే విధంగా పాటుపడదామని TAM అధ్యక్షుడు సురేష్ గెడా సభ్యులకు పిలుపునిచ్చారు.



కథ

# ఈ నగరానికి ఏమైంది ?

-- రాజశేఖర్ చెరుకూరి



కౌండిన్య ఆఫీసు పనిలో బిజీగా ఉన్నాడు. మేనేజర్ చివరి నిముషంలో చెప్పిన ప్రెజెంటేషన్ మీటింగ్ కోసం సిద్ధం చేస్తున్నాడు. ఒక పక్క ఇంటి ఓనర్ పదే పదే సెల్ కి ఫోన్ చేస్తున్నాడు. "ఈ నెల అద్దె అల్రెడీ కట్టేశా కదా" అనుకుంటూ మూడు సార్లు కట్ చేశాక నాలుగోసారి ఏమి కొంప మునిగిపోయిందో అని ఫోన్ ఎత్తాడు.

"బాబూ కౌండిన్య... నువ్వు ఆఫీసులో ఉన్నావా? "

"లేదంకుల్...ఆఫీసే నా చుట్టూ ఉంది" అని చెప్పాలనిపించి "అవునంకుల్ చెప్పండి" అన్నాడు సాధ్యమయినంత మృదువుగా..

"ఏమీ లేదు బాబు.." అని ఏదో చెప్పబోయాడు ఓనర్.

"ఏమీ లేకపోతే ఆఫీసు టైం లో ఫోన్ ఎందుకు చేశారు అంకుల్..." అనుకున్నాడు మనసులో చిరాకు ఆపుకోలేక.

"మా ఇల్లు అమ్మకానికి పెట్టాం బాబు. ఈ రోజే ఒక బేరం కుదిరింది. ఒక వారం రోజుల్లో నువ్వు రూం ఖాళీ చెయ్యాల్సి ఉంటుంది " చాలా కూల్ గా చెప్పాడు ఓనర్.

అదేంటంకుల్ ఇంత సడెన్ గా చెప్తే ఎలా? ఈ హైదరాబాద్ మహానగరంలో వారం రోజుల్లో బాచిలర్ కి కొత్త ఇల్లు ఎవరిస్తారు?

సారీ బాబు ! నీకు ముందే చెప్పాల్సింది. కానీ ఇంత తొందరగా అమ్ముడుపోతుందని అనుకోలేదు. నేను, మీ ఆంటీ మా సొంతూరు వెళ్ళిపోతున్నాం. పిల్లలు ఎలాగూ ఇంక అమెరికా వదిలి రారు కదా..సరే బాబు, నేను ఉంటాను...చెప్పాల్సింది అయిపోగానే సమాధానం కోసం ఎదురు చూడకుండా ఫోన్ పెట్టేశాడు ఓనర్.

ఏమి చెప్పాలో అర్థం కాక మైండ్ బ్లాంక్ అయిన కౌండిన్య కి ఫోన్ కట్ అయిన శబ్దం విని మళ్ళీ మేనేజర్ చెప్పిన పని గుర్తుకొచ్చింది.

తొందరగా ఆఫీసు పని ముగించుకుని ఇంటికి బయల్దేరేసరికి సాయంత్రం ఏడయ్యింది.

కారులో ఇంటికి వెళ్తుంటే ఫోన్ రింగ్ అవడంతో ఫోన్ కారు బ్లూ టూత్ స్పీకర్ కి కనెక్ట్ చేసి "హలో ప్రతాప్ రావు గారు చెప్పండి" అన్నాడు.

"ప్రతాప్ రావు గారు కాదండి" అంది అవతల మహిళ స్వరం.

"ఒహో మహాలక్ష్మమ్మ గారా చెప్పండి ఎలా ఉన్నారు" అన్నాడు.

"ఏడిశావ్ లేరా... మీ నాన్న ని పేరు పెట్టి పిలవడానికి సిగ్గు లేదు?" అంది నవ్వుతూ అమ్మ మహాలక్ష్మి.

“అంత సిగ్గుపడే పేరేమీ నాన్న పెట్టుకోలేదే ” అన్నాడు కౌండిన్య నవ్వు ఆపుకుంటూ. తల్లీ కొడుకులు ఇద్దరూ మళ్ళీ నవ్వుకున్నారు.

"ఒరేయ్ కౌండిన్య ! ఇంతకీ విషయం ఏమిటంటే నీ కోసం శాస్త్రి గారు ఒక సంబంధం తెచ్చారు. అమ్మాయిది హైదరాబాదే నంట.." ఇంకా ఏదో చెప్పబోతున్న అమ్మ మాటల్ని మధ్యలోనే అడ్డుకున్నాడు.

“అమ్మా.. మా ఇంటి ఓనర్ ఇల్లు అర్జంటుగా ఖాళీ చేసి వారం రోజుల్లో ఇంకో ఇల్లు వెతుక్కోమన్నాడు. ఇప్పుడు పెళ్ళి కంటే ముఖ్యమైన పని ఇల్లు వెతకడం. కాబట్టి ఇప్పుడు పెళ్ళి గిళ్ళీ అని నా టైం వేస్ట్ చెయ్యొద్దు.” చిరాకు పడ్డాడు కౌండిన్య.

అందుకే నీకు మూడేళ్ళ క్రితమే ఒక అపార్ట్‌మెంట్ కొనుక్కోమని చెప్పాను. ఈ అద్దె ఇళ్ళ బాధ తప్పేది నీకు.

అది కాదమ్మా ! ఈ ఐటీ జాబ్‌లో ఎప్పుడు ఏ సిటీ కి మారతామో తెలియదు. అందుకే కొనలేదు అని కవర్ చేయబోయాడు.

ఇల్లు కొంటే పెళ్ళి తొందరగా చేసుకోమంటారనే భయంతో నువ్వు ఇల్లు కొనలేదని నాకు తెలుసురా అంది మహాలక్ష్మమ్మ.

ది గ్రేట్ కౌండిన్య ని కన్న తల్లికి ఆ మాత్రం తెలివి ఉండటంలో తప్పులేదులే అని మనసులో అనుకుని "సరే అమ్మా , నేను రేపు చేస్తాను మళ్ళీ" అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. అసలు కౌండిన్య కి అరేంజ్డ్ మారేజి అంటేనే ఇష్టం లేదు. తన ఫ్రెండ్స్ చాలా మంది ప్రేమించే పెళ్ళి చేసుకుంటున్నారు.. తను కూడా ప్రేమించే పెళ్ళి చేసుకోవాలి అని భీష్మించుకున్నాడు. కానీ కౌండిన్య ని ప్రేమించాలి అని ఇంకా ఏ అమ్మాయికి అనిపించలేదు మరి.

★★★ ★★★ ★★★

నాన్న పంపిన ఇళ్ళ బ్రోకర్ భుజంగ రావు కి ఫోన్ చేస్తే ఒక అడ్రెస్ చెప్తున్నాడు ఫోన్ లో కౌండిన్య కి.

"ఈ ఇంట్లో ఎవరెవరు ఉంటారు" అడిగాడు కౌండిన్య.

"అదేంటి? ఈ ప్రశ్న ఇల్లు ఇచ్చే వాళ్ళు కదా నిన్ను అడగాల్సింది. మీరు అడుగుతున్నారేంటి ?" అన్నాడు బ్రోకర్ భుజంగ రావు.

"నీకేం తెలుసు నా బాధ.. ఆ ఇంట్లో ఎవరన్నా అమ్మయి ఉంటే ట్రై చేసుకోవచ్చని నా ఏడుపు" అని మనసులో అనుకుని, "ఏమీ లేదులే" అని అడ్రెస్ తీసుకుని ఫోన్ పెట్టేశాడు.

★★★ ★★★ ★★★

బ్రోకర్ భుజంగ రావు ఇచ్చిన ఇల్లు అడ్రెస్ తీసుకుని ఆ ఇంటికి వెళ్ళాడు కౌండిన్య. బయట బెల్ పని చేయకపోవడంతో "ఏమండీ" అని తలుపు తట్టాడు.

"వస్తున్నా... " అని లోపలి నుంచి ఒక సన్నని స్వరం వినిపించింది. ఇంతలోనే తలుపు తెరుచుకోవడం ఎదురుగా ఒక అందమైన మల్లె తీగ ఉండటం.. ఒక్క క్షణం ఏమీ అర్థం కాక... "నేను ఈ ఇల్లు అద్దెకిద్దామని వచ్చాను" అన్నాడు హడావిడిలో.

"ఎక్స్‌క్యూజ్ మీ ! మీరు అద్దెకివ్వడమేంటి" అంది అర్థం కానట్లు.

"సారీ సారీ ఈ ఇంట్లో పై పోర్షను అద్దెకు ఉందంటే వచ్చాను" అన్నాడు మళ్ళీ మాటలు సరిచేసుకుంటూ.

"ఓహో మీరేనా... అమ్మని పిలుస్తాను ఉండండి" అని లోపలికి వెళ్ళింది.

లోపల నుండి ఒక పెద్దావిడ వచ్చింది. ఇందాకటి తలుపు తీసిన మల్లె తీగకీ ఈవిడకీ ఏమాత్రం పోలిక కనిపించలేదు.

"చెప్పు బాబు, ఎప్పటి నుండీ దిగాలనుకుంటున్నావు?" డైరెక్ట్ గా పాయింట్ లోకి వచ్చింది పెద్దావిడ.

"నేను ఇప్పుడే రెడీ ఆంటీ"

"అయితే మీరు ఎల్లుండి రావచ్చు. రేపు పని వాళ్ళ చేత పైన రూము శుభ్రం చేయించి ఉంచుతాను" అంది ఆవిడ.

"పైన ఇల్లు ఒకసారి చూడొచ్చా" అని అడిగాడు కౌండిన్య.

"తప్పకుండా" అని "అమ్మాయ్" అని పిలిచింది.

ఇందాకటి మల్లె తీగ రాగానే చెప్పింది "అమ్మాయ్, ఈ అబ్బాయికి పైన ఉన్న పోర్షను చూపించి రామ్మా" అని తాళాలు ఇచ్చింది.

ఒక చిన్న హాలు, బెడ్రూం విత్ అటాచ్డ్ బాత్రూం ఉంది. అంత గొప్పగా లేకపోయినా మల్లె తీగ పక్కనే ఉండటంతో అంత ఇబ్బందిగా గా కూడా ఏమీ కనిపించలేదు.

"ఇందాక తలుపు తీసింది మీ అమ్మా గారా అండి?"

"అవును" అని ముక్త సరిగా సమాధానం చెప్పి "ఇల్లు చూడటం అయ్యిందా" అన్నట్లు చూసింది మల్లె తీగ.

"అనుకున్నా.. పోలికలు ఒకేలా ఉంటే" అన్నాడు.

ఆ మాటలకు మల్లె తీగ చిన్నగా నవ్వింది.

ఎందుకు నవ్విందో అర్థం కాకపోయినా .. "అమ్మాయి నవ్వుకు అర్థం వెదకడం అవసరమా... " అని తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు కౌండిన్య.

బయటి కొచ్చి తాళం వేస్తూ "మీకు ఇల్లు నచ్చినట్లయితే అమ్మతో మాట్లాడండి" అని చెప్పి కిందకి దారి తీసింది.

కిందకొచ్చి చెప్పాడు కౌండిన్య "నాకు ఇల్లు ఓకే అండి" అని.

"కానీ మాకు ఓకే అవ్వాలంటే మాత్రం మూడు నెలలు అద్దె ముందే ఇవ్వాలి. వెళ్ళే ముందు మూడు నెలల ముందు చెప్పాలి. లేక పోతే డిపాసిట్ వెనక్కి రాదు. ఇంతకు ముందు ఉన్న అబ్బాయి వచ్చిన రెండో నెలే చెప్పకుండా వెళ్ళిపోయాడు. పోయిన నెల అంతా మాకు అద్దె వేస్ట్ అయ్యింది" అంది ఆవిడ.

మూడు నెలలంటే ఎక్కువేమో అనుకుంటూ ఆలోచిస్తుండగానే తల్లి వెనక మల్లె తీగ కనపడింది. "నాకు ఓకే" ఇంకేం మాట్లాడకుండా అన్నాడు కౌండిన్య.

★★★ ★★★ ★★★

నాలుగు సూట్‌కేసులు కారులో వేసుకుని ఇంటి ముందు కారు ఆపాడు కౌండిన్య.

ఇంటి తలుపు తట్టి పై పోర్షన్ తాళం తీసుకున్నాడు ఇంటి ఓనర్ దగ్గరి నుండి. కొద్దిగా తెరిచిన తలుపు సందులోంచి ఓరకంట చూశాడు ఎక్కడైనా మల్లె తీగ కనపడుతుందేమో అని. ఎక్కడా జాడ లేదు.

"ఏంటి అంటీ అంతా నిశబ్దంగా ఉంది? మీ అమ్మాయి కాలేజీ కి వెళ్ళిందా?" అడిగాడు ఆపుకోలేక.

"అమ్మాయి వెళ్ళిపోయింది బాబు" అంది తాపీగా ఇంటావిడ.

"వెళ్ళిపోవడమేంటి" అర్థం కాక అడిగాడు.

"ఓ తను నా కూతురు అనుకున్నావా? లేదు బాబు. తను మా చెల్లెలి కూతురు. చిన్నప్పటి నుండి నేను తనకి బాగా దగ్గర అవడం వల్ల నన్ను కూడా 'అమ్మా' అనే పిలుస్తుంది. హైదరాబాద్ లో ఫ్రెండ్స్ ని కలవడానికి వచ్చింది. ఒక వారం రోజులు ఉండి నిన్ననే వాళ్ళ ఊరు వైజాగ్ వెళ్ళిపోయింది. మాకు ఒకే అబ్బాయి. ఆస్ట్రేలియాలో ఉంటాడు." చావు కబురు చల్లగా చెప్పింది ఆవిడ.

కౌండిన్య కి అప్పుడు అర్థమయ్యింది మల్లె తీగ ఆరోజు నవ్విన నవ్వుకి అర్థం. "డామిట్.. కథ అడ్డం తిరిగింది.." అనుకున్నాడు

"అయ్యో నా మతి మండ. మీకు మూడు నెలలు అడ్వాన్స్ ఇవ్వడానికి డబ్బు కవర్లో పెట్టి పాత ఇంట్లోనే మర్చిపోయాను. అది తీసుకుని ఒక అరగంట లో వచ్చేస్తాను ఆంటీ" అని ఆవిడ సమాధానం కోసం ఎదురు చూడకుండా కారు వైపు పరిగెత్తాడు.

"ఇంకా నయం మూడు నెలల అడ్వాన్స్ ఇచ్చి అక్కడే ఇరుక్కుపోయి ఉంటే చచ్చే వాడిని" అనుకున్నాడు మళ్ళీ ఆ ఇంటి ఛాయలకు వెళ్ళే ఉద్దేశం లేని కౌండిన్య.

★★★ ★★★ ★★★

కొత్త ఇల్లు దొరికే వరకు ఫ్రెండ్ రూం లోకి మారి మళ్ళీ వెతుకులాట మొదలెట్టాడు కౌండిన్య.

ఏ ఇంటికి వెళ్ళినా... ముదురు తీగలే తప్ప మల్లె తీగలు ఎక్కడా కనపడటం లేదు అతనికి.

ఇంతలో ఒకరోజు బ్రోకర్ భుజంగ రావు మళ్ళీ ఫోన్ చేసి ఒక నంబర్ ఇచ్చి వాళ్ళ ఇంట్లో పై పోర్షను ఖాళీ ఉంది చూసిరమ్మని చెప్తే ఆ ఇంటికి వెళ్ళాడు కౌండిన్య.

ఈసారి ఇల్లు చాలా నచ్చింది కౌండిన్య కి. అంతకు మించి ఆ ఇంట్లో కరెంటు తీగ లాంటి అమ్మాయి ఇంకా బాగుంది. అమ్మాయికి పెళ్ళి కాలేదని, ఆ ఇంట్లోనే ఉంటుందని, బీటెక్ ఫైనల్ సెమిస్టర్ చదువుతుందని మెల్లగా కూపీ లాగాడు.

వాళ్ళు చెప్పిన షరతులన్నింటికీ సరే అని చెప్పి తండ్రికి కాల్ చేసి మంచి ఇల్లు దొరికింది నాన్నా ! రేపే దిగబోతున్నాను అని చెప్పాడు.

ఇంతలో వాళ్ళ నాన్న చేతిలో నుండి ఫోన్ తీసుకున్న వాళ్ళ అమ్మ "కన్నా.. వచ్చే వారం వరకూ మంచి రోజులు లేవు రా. వచ్చే గురువారం నాడు మంచి రోజు. ఆ రోజు ఇల్లు మారు" అని చెప్పింది.

అయిష్టం గానే తలూపి ఫోన్ పెట్టేసాడు కౌండిన్య. వెంటనే బ్రోకర్ కి కాల్ చేసి వచ్చే వారం దిగుతాను. "కానీ ఈ రోజు నుండే అద్దె కడతాను ఇంకెవ్వరికీ ఆ ఇల్లు చూపించొద్దు" అని చెప్పి అతని అకౌంట్ డీటెయిల్స్ తీసుకుని బ్రోకర్ కి ఇవ్వాల్సిన డబ్బు ట్రాన్స్ఫర్ చేశాడు.

★★★ ★★★ ★★★

అనుకున్నట్టే గురువారం ప్రొద్దుటే ఆఫీసుకి హాఫ్ డే లీవ్ పెట్టి అద్దె ఇంటి ముందు వాలాడు కౌండిన్య.

ఏదో కొత్తగా అనిపించింది ఇంటిని చూస్తే. "కరెక్టు ఇంటికే వచ్చానా" అని ఒకసారి మళ్ళీ తేరిపారా చూశాడు. అదే ఇల్లు.. సందేహం లేదు. కానీ కొత్తగా సున్నం కొట్టి రంగులు వేయించినట్టు ఉంది.

వెర్రి చూపులు చూస్తున్న కౌండిన్య వైపు అప్పుడే బయటకి వచ్చిన ఇంటాయన కనపడ్డాడు.

"బాగున్నావా బాబు? బ్రోకర్ చెప్పాడు మంచి రోజు కోసం ఈ రోజు దాకా ఆగావని. ఈ రోజుల్లో నీ లాంటి పద్ధతయిన కుర్రాళ్ళు ఎంత మంది ఉన్నారు?" అన్నాడు ఇంటాయన.

మెల్లగా నవ్వి... “ఏంటంకుల్ ఇంటికి పేయింట్ వేయించారా?” అని అడిగాడు కౌండిన్య.

“అవును బాబు. మా అమ్మాయి నిశ్చితార్థం జరిపాం మొన్ననే. అబ్బాయి అమెరికాలో బాగా స్థిరపడిన డాక్టర్ గారి అబ్బాయి. కంప్యూటర్ ఇంజినీర్ గా చేసి ఇప్పుడు తను కూడా ఒక కంపెనీ స్టార్ట్ చేశాడు. ఇంకొక రెండు నెలల్లో అమ్మాయి చదువు అయిపోగానే పెళ్ళి అనుకుంటున్నాం. మొన్న వచ్చినప్పుడు హడావిడిలో నీకు చెప్పడమే మర్చిపొయ్యాను.”

ఆయన ఇంకా ఏదో చెప్తున్నాడు.. కానీ కౌండిన్య కి ఏమీ వినపడటం లేదు.

అమ్మ మంచి రోజు.. మంచి రోజు అంటే ఈ రోజు దాకా ఆగాడు. ఇదేనా మంచి రోజు? అవును ఇది నిజంగా భలే మంచి రోజు... అని మనసులో అనుకున్నాడు కౌండిన్య ఏడవలేక నవ్వుతూ.

"బాబూ" ఏదో లోకంలో ఉన్న కౌండిన్య ని కదిలించాడు ఇంటాయన.

అంకుల్... నేను పాత ఇంట్లో ఇంకో సూట్‌కేస్ మర్చిపోయాను.. తీసుకుని ఒక గంటలో మళ్ళీ వస్తా అని సమాధానం కోసం చూడకుండా కారెక్కాడు కౌండిన్య.

వెళ్తూ వెళ్తూ వాళ్ళ నాన్నకు ఫోన్ చేసి "మా ఆఫీసు లొకేషన్ త్వరలో మార్చే అవకాశం ఉంది అంటున్నారు నాన్నా. అప్పుడు ఈ ఇల్లు మా ఆఫీసుకి బాగా దూరం అవుతుంది. కాబట్టి ఈ ఇల్లు వద్దు అనుకుంటున్నాను." అని ఫోన్ పెట్టేయబోయాడు.

“కౌండిన్య.. మీ అమ్మ ఒకసారి మాట్లాడుతుందంట” అన్నాడు వాళ్ళ నాన్న.

అమ్మ ఫోన్ తీసుకుని "కన్నా.. శ్యాం ప్రసాద్ గారని నాన్న ఫ్రెండ్ ఒకాయన హైదారాబాద్ లో ఉంటారని చెప్పాను కదా. వాళ్ళ అమ్మాయికి సంబంధాలు చూస్తున్నారంట. నీకేమన్నా నచ్చుతుందేమో అని ఒక ఫొటో తెప్పించారు నాన్న. నీ ఈమెయిల్ కి పంపాను. నీకు కూడా ముప్పై ఏళ్ళు దాటుతున్నాయి కదా. ఒకసారి చూసి నచ్చితే పెళ్ళి చూపుల కోసం మేము హైదరాబాద్ వస్తాం. ఫొటో చూసి ఫోన్ చెయ్యి కన్నా" అంది.

తీగల వేటలో అలసిపోయిన కౌండిన్య ఏ ముహూర్తాన ఉన్నాడో ఫోన్ మాట్లాడుతూనే ఈమెయిల్ ఓపెన్ చేసి చూశాడు. అమ్మాయిని చూడగానే బంగారు తీగ లాగా అనిపించింది.

ఫొటో చూసినట్టు అమ్మకు చెప్పకుండా "సరే అమ్మ.. మీకు నచ్చితే నాకు నచ్చినట్టే.. పెళ్ళి చూపుల డేట్ ఫిక్స్ చేసి చెప్పండి. ఆఫీసులో లీవ్ పెట్టాలి కదా.." అని ఫోన్ పెట్టేశాడు.

కొడుకు ఫోన్ పెట్టెయ్యగానే కౌండిన్య తండ్రి బ్రోకర్ భుజంగ రావుకి ఫోన్ చేశాడు. "మేము ఎలాంటి ఇళ్ళు కావాలనుకున్నామో అలాంటి ఇళ్ళు మా అబ్బాయికి చూపించినందుకు చాలా థాంక్స్ బాబు. నీకు ఇస్తామన్న డబ్బులు నీ అకౌంట్ కి ట్రాన్స్‌ఫర్ చేశాం. ఇంకా మా ఫ్రెండ్స్ లో ఇలాంటి పిల్లలు ఉన్న వాళ్ళు ఉన్నారు. వాళ్ళకి కూడా నిన్నే రికమెండ్ చేస్తా." అని ఫోన్ పెట్టేసి మహాలక్ష్మమ్మ వైపు విజయ గర్వంతో చూశాడు ప్రతాప్ రావు.

# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# SAT ACT PREP
## Score Guarantee Program

Y2 Academy — Action Achievement Advancement — 1995

New SAT — At least 270pt. Increase or Minimum 1500pt. (1600 Perfect)

ACT — At least 6pt. Increase or Minimum 33pt. (36 Perfect)

**Y2 Academy Ellicott City Perfect Scores**

- Mae Abdullah (Atholton High)
  Perfect Score in SAT English 800
- Mayur Krishna (Centennial High)
  Perfect Score in SAT Math 800
- Michelle Munn (Long Reach High)
  Perfect Score in ACT English 36

**2017 Fall Semester**

SAT Course : October 21, 2017 - March 8, 2017
ACT Course : October 21, 2017 - April 13, 2018

**2017 Winter Semester**

